


# పిశంపుఠిసిన రాత్రి

'ఎల్లోరా'

"లచ్చీ! లచ్చీ!!"

దొరగారింట ఉదయం నుంచీ వంచిన తల ఎత్తకుండా పనిచేసి అలిసిపోయి వచ్చిన గంగడు వంగుని గుడిసెలోకి అడుగు వేస్తూ పిలిచాడు.

తన గుడిసెను చూసి ఎంత బాధ పడతాడో, తన లచ్చిని చూస్తే అంతగా ఆనందిస్తాడు గంగడు.

"వచ్చేసే, మావా!" అని, మండ కుండా ఏడుస్తున్న కట్టెలను పొయ్యిలోకి తోస్తూ సమాధానం ఇచ్చింది లచ్చి.

"ఏటి, మావా? ఏటోలా అలా చిత్తుండావు?'

'ఎదవ బతుకు!' తనలో బాధగా అనుకొన్నాడు గంగడు.

"ఏంటి జరిగినాదేంటి, మావా? దొర కూకలెట్టినాడా? ఏటి జరిగినాదేంటి?"

"నే నేమో ఆ దొరసాని కాకుండా ఆ దొర పెంచే కుక్కల్నికూడా పెంచి నీళ్ళు పోసి సాకా. ఆ బంగారాల్తో పెట్టి పెట్టనా సెమట పోసుకుని సెరగాల. ఏటోలే, సెమ పడదాం, దాకలో మన గుప్పెడు మూకలు ఎక్కువ ఉడకేసుకో వచ్చునుకొన్నా. కాని, ఛీ! ఎదవజన్మ! నీవు ఈ కానెడు గుడిసెలో ఇంత సెమ పడుతుండావని తెలిసి చావలేదే, లచ్చి! ఛీ! ఏం బతుకులో!" లచ్చి పొగలో పొయ్యి వద్ద ఊదుతూ పడుతూన్న బాధని చూసి బాధ పడ్డాడు.

"ఏటి, మావా! వచ్చేది ఉగాది గందా? ఈ మాటలేంది! సంతోసంగా ఉండాలిగందా? ఏంతోటు జరిగినా వేంటి? కొత్త కడవ కొందామంటే ఊఁ అన్నావు. కొత్త సీర కొనాలంటే ఓ అన్నావు. ఈ కొత్త ఉగాదికి పెట్టినట్టు లేసుకొని సినిమా కెల్దారన్నావు. ఇంకేంటి లోటు, మావా? లేములు. నందేకాడ గంజినీళ్ళు తాగినోడివి. సూడు, సెమట ఎలా మెరుస్తూందో!" అంటూ ముంత చేత్తో తీసుకుని స్నానానికి ఉడుకునీళ్ళు సిద్ధం చేయడానికి గుడిసెలోంచి బయటికి నడిచింది లచ్చి.

వంగుని బయటికి వెడుతూన్న లచ్చిని చూసి 'ఈ యాశే సినిమా మాత్ర ఎంత బాగుంటుందో' అనుకొన్నాడు, తనలో గంగడు.

డబ్బు ఎక్కడిది? అని తలుచుకోగానే 'ఏటి జన్మమో' అని వేదుగా ఆ మాటను మింగేశాడు.

కూడు వండిన కడవ, సేపలు వేయించిన మూకుడు, ఉల్లి, సేప కూరగా పెట్టిన పులుసుముంత. ముందు కాళ్ళు మడతేసుకు కూర్చుని తనకూ, గంగడికీ వడ్డించింది లచ్చి.

లచ్చిని ఓరగా పరికిస్తున్నాడు గంగడు. తనకు తెలియకుండానే కింది పెదవిని పై పెదవితో నొక్కుకున్నాడు.

● ● ●

"ఒరేయ్, గంగన్నా!" దొర పిలుపుకి చేస్తున్న పనిని గిరవాటేసి, తలపాగా సవరించుకొంటూ ఎదురుగా వచ్చి నించున్నాడు.

దొర పేరు పెట్టి పిలిచాడంటే ఏదో పెద్ద పనుందనేది గంగన్న సర్వీసులో బాగా తెలుసుకున్న విషయం.

కాని, సాధారణంగా తనను ఏ పనికీ వెంటపెట్టుకెళ్లడుదొర. ఒకసమయంలో అనిపించిందికూడాను— 'కారులో రాజాగాడినే ఎందుకు పోతాడు ఎప్పుడూ, నన్నెప్పుడూ వస్తావురా అని అయినా అనరేం?'

వెధవ మనసు— చెప్పద్దూ— దొర తాగుతూంటే ఒక్కసారి తానూ ఓ చుక్క గొంతులో పోసుకోకూడదా అనీ, జంతువుకు జంతువునే కాల్చుకు పళ్లతో కొరికి పీక్కుని తింటూంటే తనకూ ఓ ముక్క పంచెయ్యాలనీ, అప్పుడప్పుడు జయమని వెళ్లే దొర కారులో దూరంగా వున్నా కూర్చు వెళ్లాలనీ అనిపించిన రోజులు ఉన్నాయి.

"నీకు బుద్ధి ఎప్పుడొస్తుందిరా?" దొర అన్న ఈ మాటకు గతుక్కుమన్నాడు గంగడు. చెరిగొట్టిన ఈగల్లా అప్పటి దాకా మనసులో ఆడుతున్న ఆలోచనలు ఎగిరిపోయాయి.

"ఏంటి, బాబుగోరూ!" వినయంగా చేతులు కట్టుకుని అడిగాడు గంగడు.

"ఆ రాజాగాడు చూడు, ఎంత హుషారుగా ఉంటాడో!"

దొర మాటలు అర్థం కాలేదు గంగడికి. తల గోక్కుంటూ ఉండి పోయాడు. అంతలోనే ఏదో గ్రహించి నట్లు కళ్లు పెద్దవి చేసుకున్నాడు.

"ఆ హుషారంతా అతడి కాదు, దొరా! మీరు పోయిస్తున్న అదుగు బుదుగు సీసాల మహిమట!"

ఈ మాటకు నవ్వొచ్చింది దొరకు. నవ్వుకొన్నాడు.

"తప్పు మాటాడానా దొరా?"

"కాదురా! నిజం పలికావు. అసలు హుషారంతా అందులోనే ఉందిరా."

"ఏంటో, దొరా! అదంటే మా పెద్ద సిరాకేత్తది. ఓ నాడేమో ఆట సూసి నప్పుడు నాకూ రుచి సూడాలనిపించింది."

"చూశావా?"

"నా కేడది దొరా!"

"ఇక్కడుందిగా?"



నిడల జాడలు

ఫోటో—భరద్వాజ (మద్రాసు-18)

"అది నరగం కావాలనుకొనే నోళ్లను కోవాలని రాజాగాడు సెప్పిండు దొరా. నే నొక్కడినే నరగాని కెడితే ఎట్టా దొరా? ఎడితే నా లచ్చి, నేనూ కలిసే ఎల్లాలన్నా దొరా. 'పిచ్చోడా!' అంటూ ఎకసక్కెం చేసి పారేసిండు దొరా."

ఈ మాటలు విన్న దొరకు గంగడు పనికొస్తాడనిపించింది.

"రాజాగాడు పనిమీద ఊరు వెళ్లాడు. సినీ, ఈ రోజు నాతో కారుమీద వస్తావా?"

దొర నోటంట ఈ మాట రాగానే, మూత తెరవగానే బుస్ మనే బ్రాందీ సీసాలా గంగన్నలో ఆనందం పొంగులు వేసింది.

'దొర నిజంగా తనను కారులో తీసుకు పోతానంటున్నాడా?' అనుకున్నాడు.

ఆశ్చర్యంనుంచి తేరుకుని, తలకు చుట్టిన తలగుడ్డను తీసి ముఖం తుడుచుకుంటూ—"ఎప్పుడేంటి, దొరా?" అని అడిగాడు.

"ఏ మోహం. ఎప్పుడో ఏమిటిరా— ఇప్పుడే. ముఖం కడుక్కుని బంగళాలోకి రా."

దొర వెళ్లిన వైపే చూస్తున్న గంగన్నకి ఆ దారి ఎంతో ఆనందంగా, హాయిగా కనిపిస్తోంది.

"ఈ చొక్కా వేసుకో."

"ఏటి, దొరా, ఇది? నా కేంటి, దొర గుడ్డలేంటి! ఏర్నైనా పరికించినారంటే, 'అరే, గంగన్నా, దొర దుస్తులు దొంగిలించు కొచ్చినావ్రా' అని అడుగుతారు. అనుమానిస్తారు. మరిగంతే గంద, బాబయ్యా? లేపోడు దొర చొక్కా తగిలించుకొంటే మధ్యాన్నేల ముక్క పాడిన నట్టు సూత్తారు గందా సెజలు!"

"నేను ఇస్తున్నాగా? మార్చుకో చొక్కా."

తెల్లటి గూడకట్టు పంచ, దానిమీద దొర ఒంటిమీద నలిగి అనేక శరీరాల రాపిడితో పాతబడిన తెల్లగా ఉన్న గ్లాస్కో లాల్చీ— చూసుకుంటే తనకే ఎంతో ఇదిగా ఉంది— 'ఓ సారి గాజుకాడ ముఖం చూసుకుంటే' అనిపించింది.

అద్దంలో తన ముఖం తనకే ఓహో అనిపించింది.

'ఈ సమయంలో లచ్చి ఒస్తే ఎంత బాగుంటుందో గందా!'

'ఓలె, మావా! కొత్తగా చూసిన సినిమా ఆటలో ఈరోలా ఉండావు గందా అని నా టేసుకోదూ? సినీ, దొరతో చెప్పి ఒక్క అంగలో గుడిసెకాడ వాలితే, అసలు మావను గురుతు పడతాదా అంట!'

గంగన్న ఈ లోకంలో లేడు. ఆనందపు టంచుల్లో, లచ్చి చీరకొంగు పట్టుకొని ఎక్కడికో ఎగిరిపోతున్నాడు.

తిన్నగా దొర గదిలోకి వెళ్లాడు. దొర లేడు. టేబులుమీద సెంటు, పౌడరు, అత్తరు కంటపడ్డాయి.

ఆ సమయంలో రాజాగాడు గుర్తు వచ్చాడు. 'ఈడు అందంగా ఉండడానికి ఇదా కారణం' అనుకొన్నాడు గంగన్న.

తలకు సెంటు పూసుకుని, పౌడరు అద్దుకుని, తల దువ్వుకుని, సెంటు రాసుకుని నిలువుటద్దంలో చూసుకున్నాడు. జుట్టును చేత్తో సవరించుకొని, 'సినిమా ఈరో నా కంటే అందంలో పొడిచేసినాడా ఏంటి?' అను కొన్నాడు. అనుకొంటూండగానే బయట కారు హారన్ పీపుమీద చరిచినట్లయింది. ఒక్క ఊపున కారులో ఎగిరి కూర్చు న్నాడు దొర పక్కన గంగన్న.

కారు వేగంగా, గంగన్నకు తెలియని చోటుకి, దొరకు తెలిసిన చోటుకి వెళు తూంది.

● ● ●

"లచ్చీ! లచ్చీ!"

నిద్రలో ఉన్న లచ్చికి మామ పిలుపు వినిపించి గుడిసెలోంచి బయటకి వచ్చింది.

'నా మతిమరుపుకాని, మావ ఏడొ స్తాడు—ఇంత రాత్రేళ?' అనుకొంది.

"లచ్చీ! ల. . . చ్చీ. . .! రాయే! వచ్చెయ్యే. . ." మాటలు తడబడు తున్నాయి. కాళ్లు వంకరలు తిరుగు తున్నాయి.

'యారబ్బా! మావ కనపించడు. యారిదంట ఈ కూత?' అనుకొంటూ అటూ ఇటూ పరికించిన లచ్చికి తూలుతూ తన వైపే వస్తున్న వ్యక్తి కనిపించాడు.

'మావకూడా ఈడ లేడు.' ఏదో గుబులుగా ఉంది గుండెలో.

"రాయే, లచ్చీ!" ఇంకా దగ్గరిగా వచ్చాడు.

మాటిగా చూసింది లచ్చి.

"మారాజబిడ్డలా గుండాడు. తెల్ల బట్టలు, ఓలకం సూత్తూంటే..."

భయం వేసింది లచ్చికి.

'ఎదవలోకం! యారినీ నమ్మకూడదు' అనుకొంది. పాకలోకి వెళ్లి తడిక గట్టిగా ముడి వేసి, 'అమ్మయ్య' అని గట్టిగా శ్వాస తీసుకుంది.

ఒక్క నిమిషం భయంగా, నిలవ లంగా జరిగింది.

తడికమీద ఎవరో దభాలున పడి నట్లు అయింది. ఎవరో పిలుస్తున్నారు.

ఒణికిపోయింది లచ్చి.

భయంతో లేచి నించుంది!

మామ కోసం ఆశగా కళ్లు విప్పి నలు మూలలా వెతికింది లచ్చి!

'ఈడి కేంటి ఈ యాల? గుడిసెకి రాలేదు. ఈడ యాడో తూలుతూం డాడు. ఈడుంటే ఇక నాబం లేదు. ఎళ్లిపోయి దొర బంగళాకు లగెత్తి మావ కాడ వాలాల.'

ఎలాగో తప్పించుకొని బయటికి వచ్చింది లచ్చి.

"లచ్చీ!" తిరిగి పిలుపు.

'మావ పిలుస్తున్నట్టే ఉందా

నేంటి?' అనుకొంది లచ్చి. మావ కాదు గందా అని అనుమానం వచ్చి ఓ క్షణం ఆలోచించింది.

'మావ ఇలాగుంటాడేంటి — దొర బాబులాంటి గుడ్డ లేసుకొని? ఈ డెవడో?' గుర్తించని లచ్చి పరుగెత్తింది దొర బంగళాకు.

ఒళ్ళంతా చెమటలు కారుతున్నాయి. గుండెలు దడదడ కొట్టుకుంటున్నాయి. ఆయాసం, నీరసం, భయం ముందుకు తోస్తున్నాయి.

'మావా!' బంగళా గేటు భళ్ళున తోసుకుని లోపల పడిపోయింది లచ్చి.

లచ్చి కళ్ళు మావ కోసం వెతుకుతున్నాయి. నీళ్ళ కోసం పెదిమలు కదులుతున్నాయి.

"ఏయ్! రాజా!! గంగన్నా!" బంగళా లోంచి మత్తుగా పిలుస్తున్నాడు దొర.

గట్టిగా పిలవాలని దొర తాపత్రయం. లేవాలని ప్రయత్నం. బ్రాందీ కళ్ళలో కెరటాలు తన్నుతూ మత్తుగా జోల పాడుకొంటూంది. ఒళ్ళంతా బరువుగా ఉంది.

'వెధవలు అవసరానికి ఒక్కడూ ఉండి చావరు!' మైకంలో పాండాతనం హుంకరించింది.

పక్కమీదనుంచి లేవాలని దొర తాపత్రయం. బద్ధకంగా మైకం పడుకోమంటూంది.

"మావా!" తిరిగి పిలిచినట్టు పిలుపు! దొర లేచాడు. కళ్ళు అస్పష్టంగా చూస్తున్నాయి. ఒళ్ళు తూలిపోతూంది. పెదాలు బరువుగా ఉన్నాయి. ఆ మూలకూ, ఈ మూలకూ ఊగుతూ వరండాలోకి వచ్చాడు దొర. లైటు స్విచ్ ఎలాగో మొత్తంమీద నొక్కాడు.

వెలుతురు గేటు వరకూ అలుముకుంది.

అయితే ఏమి! దొరకు ఏమీ కనిపించడం లేదు. కనిపిస్తున్నది బ్రాందీగుర్తులు, వినిపిస్తున్నవి ప్రియురాలి కొంటె పిలుపులు.

"మావా. . ."

ఎవరో నడిచి వస్తున్నట్లుగా అనిపిస్తుంది దొరకు. ఆ అనిపించడం ఎంతో సేపు నిలవడం లేదు. అంతలోనే కెరటాలలా అలుముకుపోయే కళ్ళు.

తన కాళ్ళమీద ఎవరో పడినట్లుయింది.

"ఎవరు?" దొర కంఠంలోంచి బలవంతంగా బ్రాందీ వాసన నింపుకొని వచ్చిన ప్రశ్న.

సమాధానం లేదు!

ఆయాసంగా గుండెలు ఎగరేస్తున్న మనిషి తన ముందు ఉంది.

'ఇంకెవరు? నా కోసం, దొర కోసం వచ్చిన నా అందాల భరిణ' అనుకొంటూ వంగుని చేయి అందించి, నడిపించుకొని, తనతో తడబడే అడుగులు సరిగా వేసుకొంటూ గదిలో పక్కమీదికి వెళ్ళాడు దొర.

లచ్చి బరువుగా ఆ పక్కమీద కొట్టేసిన చెట్టులా పడిపోయింది.

దొర పిలిచాడు. కదిపాడు. పలుకు లేదు, ఉలుకు లేదు.

పక్కన ఉన్న గాజు గ్లాసుతో నిండుగా పోసిన బ్రాందీని తీసుకొని తిరిగి నోటి వద్ద పెట్టుకున్నాడు. ఇదే సమయంలో లచ్చి 'దాహం' అంటూ మూలిగింది.

"నీకూ కావాలా? ఆడది అడిగి, తాగితే మగాడి పంట పండినట్లే" అంటూ ఆ గ్లాసుని లచ్చి పెదాలకు అందించాడు దొర.

గడగడ నాలుగు గుక్కలు తాగేసింది లచ్చి. అంతలోనే—"ఏంటిది, మావా! చేదు యిసం లాగుందాది" అంటూ చేతులతో ఎదకొట్టింది.

కాస్త ప్రాణం లేచి వచ్చింది లచ్చికి. ఆయాసం తగ్గింది.

పిచ్చిగా పలు మూలలా చూసింది—

ఎదురుగా దొర!

పరుపుమీద తాను!

వణికిపోయింది. "మావా" అంటూ గట్టిగా అరిచింది.

చిన్నగా, గర్వంగా నవ్వుతున్నాడు దొర.

ఆ నవ్వు లచ్చి గుండెల్లో సమ్మెట దెబ్బలా తగిలింది.

'ఏటబ్బా! పెదాలు ఏదోలా ఉండాయి. కళ్ళు తిరుగుతుండాయి. ఒళ్ళు ఏదోలా అయిపోతుండాది' అనుకొనేలోగా లచ్చి తాగిన బ్రాందీ లచ్చిని మత్తులో ముంచేసింది.

మత్తునుంచి కాస్త తేరుకున్న దొర కళ్ళు పెద్దవి చేసి, పెద్దలైటు గదిలో వేసి చూశాడు.

లచ్చి!

తన మనివాడు గంగన్న భార్య! తనతో తను అనుకొన్నాడు.

'రాజాగాడు లచ్చి అందాన్ని గురించి చెబితే ఏమిటో అనుకొన్నాను. అబ్బ! ఎంత అందంగా మెరిసిపోతూంది! అందుకే గంగన్న లచ్చిని తలుచుకు తలుచుకు మురిసిపోవడం.' దొర స్వగతంలో గతం తలుక్కుమంది.

దొర చేతులు లచ్చిమీద పడ్డాయి.

లచ్చి కదంలేదు!




అభయ గణపతి చిత్రం—కె. రంగారావు (దేవరకొండ)

లచ్చి ముఖం దొర చేతుల్లో ఇమిడిపోయింది.

లచ్చికి ఏం తెలియడం లేదు.

దొర స్వర్గంలో తేలుతున్నాడు.

లచ్చి నరకంలో చిక్కుకుని గింగిరం తన్నుకొంటూంది.

• • •

రాత్రి మూడు గంటలు దాటింది.

గుడిసెకాడ పడి ఉన్న గంగడికి మైకం పోయి తెలివి వచ్చింది.

లచ్చి కోసం వెతికాడు— లేదు.

బయటికి పరుగెత్తాడు. అలా పరుగెడుతూనే ఉన్నాడు—"లచ్చీ! లచ్చీ!!" అని అరుస్తూ.

దూరంగా లచ్చి పడి ఉంది! లచ్చిని గుర్తించాడు గంగడు.

"లచ్చీ!" అంటూ అరిచి మీద వాలిపోయాడు గంగన్న.

పలకడం లేదు, ఉలకడం లేదు లచ్చి. ఇక పలకదనీ, ఉలకదనీ తెలియని గంగన్న లచ్చిని పిలుస్తున్నాడు.

"లచ్చీ" అంటూ పిచ్చిగా అరిచాడు; అరుస్తున్నాడు!

గంగన్న భుజంమీద ఎవరిదో చెయ్యి బరువుగా పడగా తలెత్తి చూశాడు గంగన్న.

"దొరా! నా లచ్చి పస్నాన్నాయం పోయింది, దొరా!" అంటూ బావురుమన్నాడు.

"నీ లచ్చి అదృష్టవంతురాలు. ఆనందంగా వెళ్ళిపోయింది" అని దొర ఓదార్పు, దహనానికి ఖర్చుల కోసం డబ్బు గంగన్న చేతిలో పడేసి కారులో వెళ్ళిపోయాడు.

ఆ డబ్బులో మోసం, ఆ దానంలో అక్రమం ఉన్నాయని తెలియని గంగన్న నిర్వికారంగా ఇంకా లచ్చి కోసం చూస్తున్నాడు.

'కొత్త ఉగాదికి సినిమా కెళ్ళాలని చెప్పి, చెప్పకుండా నన్నొదిలి ఎళ్ళిపోయావా, నా లచ్చీ' అనుకొంటూ ముందుకు ఎక్కడికో వెళ్ళిపోయాడు గంగన్న.

'మన కొంపల్లో ఉగాదులు ఇలాంటి వేళే, లచ్చీ! దొరకు ఉగాది కాని, నీకూ, నాకూ ఉగాది ఏమిటే!'— ఏదో అనుకొంటూ నడుస్తున్నాడు.

పిచ్చివాడైపోయాడు గంగడు. పిచ్చిగా తిరుగుతాడు.

లచ్చిని పిలుస్తాడు!

లచ్చిని వెతుకుతాడు!

• • •

దొర ఉగాది బాగా జరుపుకున్నాడు.

గంగడు ఉగాదినాడూ పిచ్చివాడుగా లచ్చి కోసం వెతుకుతూనే ఉన్నాడు! *